విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 1 జనవరి 2025 పేజీలు : 4 వేల : 2.00


## స్కిల్ యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలి

# ఎమ్మెల్యే హరీశ్ రావు




స్కిల్ యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్కిల్ యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలి ఎమ్మెల్యే హరీశ్ రావుస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంపై హరీశ్ రావు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ పక్షాన సంతాప తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నామని ప్రకటించారు. మన్మోహన్ సింగ్?కు భారతరత్న ఇవ్వాలని సభలో పెట్టిన తీర్మానాన్ని సమర్థించారు. పీవీకి భారత రత్న ఇవ్వాలని ఇదే సభలో కేసీఆర్ తీర్మానం చేసి కేంద్రానికి పంపితే, వారికి భారతరత్న ఇచ్చారన్నారు. మన్మోహన్ సింగ్‌కు సంబంధించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని ప్రకటించారు. రాజ్య సభలో 33 ఏండ్లు పనిచేశారని, ఇక్కడ పెద్దల సభ శాసనమండలిలో కూడా వారికి నివాళులర్పిస్తే బాగుండేదన్నారు. పీవీ తన కేబినెట్?లో మన్మోహన్ సింగ్‌ను ఆర్థికశాఖ మంత్రిగా తీసుకున్నారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేశ ఆర్థికరంగానికి తనదైన శైలిలో దశ దిశను చూపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అన్నారు. మన్మోహన్ మిక్స్ అనే స్థాయికి దేశ ఆర్థిక విధానాలను ప్రభావితం చేశారన్నారు. యూపీఏ -2లో చాలా కుంభకోణాలు, కేసులు, అరెస్టులు జరిగాయని. కానీ, మన్మోహన్ సింగ్ పై ఒక చిన్న ఆరోపణ కూడా రాలేదని చెప్పారు. అడ్మినిస్ట్రేటర్?గా, రాజ్యసభ సభ్యుడిగా, ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ తనదైన ముద్ర వేశారన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ టీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్నపుడు, తెలంగాణ ఏర్పాటు చేస్తామని స్వయంగా సోనియా గాంధీ కరీంనగర్ సభలో ప్రకటన చేశారన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అప్పుడు మన్మోహన్ సింగ్ పిలిచి కేంద్ర కేబినెట్?లో చేరాలని కేసీఆర్‌ను అడిగారన్నారు. అయితే, తెలంగాణ ఏర్పాటుతో పాటు కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో తెలంగాణ అంశాన్ని చేర్చాలని కోరిన తర్వాతే కేబినెట్?లో చేరేందుకు అంగీకరించారని గుర్తుచేశారు.

## డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్..?

### ఆలోచింపజేస్తున్న ప్రభాస్ అవగాహన వీడియో




ప్రభాస్ లైఫ్ ఆలోచింపజేస్తున్న లో అవగాహన వీడియో. మనకి బోలెడన్నీ ఎంజాయ్ మెంట్స్ ఉన్నాయి. కావలసినంత వినోదం ఉంది. మనల్ని ప్రేమించే మనుషులు. మన కోసం బ్రతికే మనవాళ్ళు మనకి ఉన్నప్పుడు. ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్. ఈరోజు నుండి డ్రగ్స్ కి గుడ్ బై చెప్పండి. మీకు తెలిసిన వారెవరైనా డ్రగ్స్ కి బానిసలైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వగలరు"అంటూ ప్రభాస్ తెలిపారు. అయితే, డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ మహా కార్యంలో టాలీవుడ్ హీరోలు, హీరోయిన్స్ తమ సందేశాలను వీడియోల ద్వారా తెలుపుతున్నారు. అయితే, మరికొన్ని గంటల్లో 2024కు ఎండ్ కార్డ్ పడనుంది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అందరిలో ఉత్సాహం మొదలైంది. ఈ క్రమంలో ప్రభుత్వం, పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎందుకంటే, తాగి నడుపుతూ ప్రమాదాలు, డ్రగ్స్ తీసుకుని అత్యాచారాలు ఎక్కువ అవుతున్నాయి. కనుకే, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, నడుచుకోవాలని జాగ్రత్త చెబుతూ. హెచ్చరిస్తున్నారు.

## గురుకుల కాలేజీలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



ఖమ్మం మధిర మండలంలోని కిష్టాపురం ఎస్సీ గురుకుల కాలేజీలో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సాయి వర్ధన్ నిన్న రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తోటి స్నేహితులు తెలిపారు. అతడి స్వస్థలం ముదిగొండ. సూసైడ్కు గల కారణాలు తెలియాల్సి ఉంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## యెమెన్‌లో నిమిష ప్రియకు మరణశిక్ష

### అధికారులతో భారత ప్రభుత్వం చర్చలు



యెమెన్‌లో కేరళకు చెందిన నర్సు నిమిష ప్రియ (36)కు మరణశిక్ష విధించిన విషయం కలకలం రేపుతోంది. యెమెన్ జాతీయుడి హత్య కేసులో నిమిష ప్రియ దోషిగా తేల్చబడగా, ఇటీవలే యెమెన్ అధ్యక్షుడు రషద్ అల్ అలిమి ఆమె మరణశిక్షను ధృవీకరించారు. ఈ శిక్షను నెల రోజుల లోపు అమలు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై భారత విదేశాంగశాఖ స్పందించింది. నిమిష ప్రియ కేసు తమ దృష్టికి వచ్చినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయం అందించేందుకు భారత ప్రభుత్వం యత్నిస్తోందని పేర్కొన్నారు. 2017లో జరిగిన యెమెన్ జాతీయుడు అబ్దో మెహదీ హత్య కేసులో నిమిష ప్రియను అరెస్టు చేశారు. దర్యాప్తు అనంతరం ఆమెను దోషిగా తేల్చిన కోర్టు మరణశిక్ష విధించింది. ఈ నిర్ణయంపై నిమిష ప్రియ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసినా, దాన్ని తిరస్కరించారు. చివరగా, యెమెన్ అధ్యక్షుడు మరణశిక్షను ధృవీకరించడంతో నిమిష ప్రియ పరిస్థితి దారుణంగా తయారైంది. నిమిష ప్రియను శిక్ష నుంచి కాపాడే శక్తి ఇప్పుడు హత్యకు గురైన వ్యక్తి కుటుంబ సభ్యుల చేతిలోనే ఉంది. అయితే, అధ్యక్షుడి నిర్ణయం ఆమె కృషిని వృథా చేయడంతో పరిస్థితి మరింత క్లిష్టమైంది. నిమిష ప్రియ మరణశిక్ష రద్దు చేయించేందుకు భారత ప్రభుత్వం యెమెన్ అధికారులతో చర్చలు జరుపుతోంది. నిమిష కుటుంబ సభ్యులు ఆమెకు న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో ఎదురుచూస్తున్నారు. ఈ ఘటన భారతీయుల మనోభావాలను కలిచివేసింది. నిమిష ప్రియకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వం, యెమెన్ అధికారులను పలువురు కోరుతున్నారు.







## పాల్వంచ మున్సిపల్ కార్మికులకు అల్పాహారం పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 31 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన ఆకిరెడ్డి శ్రీనివాసరావు (రేగళ్ల శ్రీను) మాతృమూర్తి రాజమ్మ గారి జ్ఞాపకార్థం సందర్భంగా మంగళవారం 187 మందికి అల్పాహారం ఏర్పాటు చేయగా మున్సిపల్ కమిషనర్ సుజాత కార్మికులకు అల్పాహారం, అందించారు పాల్వంచ మండలం యానం బైలు గ్రామానికి చెందిన బుడగం నాగేశ్వరరావు అరటిపళ్ళు అందించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుజాత మాట్లాడుతూ సేవా దృక్పథంతో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమం ఎంతో పుణ్యమని ఇలాంటి సేవా దృక్పథం మరికొంతమందికి ఆదర్శంగా నిలుస్తుందని ఈ కార్యక్రమము ఏర్పాటు చేసిన ఆకి రెడ్డి శ్రీనివాసరావు ను అభినందించారు ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు కనగాల అనంతరములు బుడగం నాగేశ్వరరావు నల్లెల వాసు పారిపత్తి వెంకటేశ్వర్లు కోళ్ల మోహన్ రావు బోశెట్టి సాంబయ్య కతోజు నాగేంద్ర తాజుద్దీన్ గాడేపల్లి వీరభద్రం యడ్లపల్లి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 31 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సంతోషాల నడుమ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ప్రజలకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరపున భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ రోజు రాత్రి జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీ చేపడతామని చెప్పారు.

## నార్లాపూర్ గ్రామం లో పర్యటించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**డిసెంబర్ 31బీ హన్మకొండ జిల్లాబీ నడికుడ మండలం(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**

నార్లాపూర్ గ్రామం ముంపు ప్రాంతంనకు గురి కాకుండా శాశ్వత ప్రతిపాదికన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశించారు.మంగళవారం నడికుడ మండలం నార్లాపూర్ గ్రామంలోని పెద్దవాగుపై బ్రిడ్జి, చెక్ డ్యామ్, మత్తడి కాల్వను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. నార్లాపూర్ గ్రామం ముంపుకి గురి కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కల్వర్టు ఇరువైపులా,మత్తడి పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. అలాగే ముంపు ప్రాంతంలో ఉన్న ఇళ్లకు కూడా ఇందిరమ్మ ఇళ్లను కూడా కేటాయించాలని గ్రామ ప్రజలు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవలు మరువలేనివి,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్..





**-జిల్లా ట్రెజరీ అధికారి కాట్నపల్లి నీరజ ఉద్యోగ విరమణ..**

**వేములవాడ, డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

డిస్ట్రిక్ట్ ట్రెజరీ అధికారి (డీటీఓ)గా కాట్నపల్లి నీరజ సేవలు మరువలేనివని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కొనియాడారు. డీటీఓ కాట్నపల్లి నీరజ ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. కాట్నపల్లి నీరజ ట్రెజరీ శాఖలో దాదాపు 38 ఏండ్ల క్రితం జూనియర్ అకౌంటెంట్ నుంచి తన సేవలు మొదలు పెట్టి, అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారని వివరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జనవరి 20 వ తేదీ 2021 నుంచి డిసెంబర్ 31 వ తేదీ 2024 వరకు సేవలు అందించారని పేర్కొన్నారు. ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



**-పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు...**

**జగిత్యాల ,డిసెంబర్ 31(మన వార్త ప్రతినిధి సాకేత)**

గత 22 రోజులు గా సమ్మె చేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వము వెంటనే చర్చలకు పిలిచి రెగ్యులరైజ్ చేసి వారికి మినిమం టైమ్స్ స్కేల్ వర్తింప చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు అన్నారు. ఈరోజు కొడిమ్యాల మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ తిప్పాయ పల్లె లో ముదిగంటి శ్రీధర్ రెడ్డి( స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ ) పదవీ విరమణ సన్మాన మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు వెట్టిచాకిరి చేస్తూ పనిచేస్తున్నారని అలాంటి వారిని విద్యాశాఖలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు మండల నోడల్ అధికారి వేంకట స్వామి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అసోసియేట్ అద్యక్షులు మల్లారెడ్డి మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సోమవారం కొత్తగూడెం లో జరిగిన డిజిటల్ మీడియా సమావేశములో నకిలీ విలేకర్లు అని

## నకిలీ యూట్యూబర్లు అని జిల్ల ఎస్పీ కి పిర్యాదు చేయడం దుర్మార్గం దురదృష్టకరం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 31 (మనవార్త ప్రతినిధి )**

తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గతములో దశాబ్ద కాలంలో ఒక న్యూస్ చూడాలంటే కనీసం 24 గంటలు సమయం పట్టేది ప్రస్తుతం అదే న్యూస్ నిమిషాల వ్యవధిలో ఇప్పుడు టేలి కాస్టు అవుతుంది దీనికి కారణం సోషల్ మీడియా మరింత విప్లవాత్మకంగా దేశ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడమే ఇందుకు కారణం.అలాంటి సోషల్ మీడియాపై డిజిటల్ మీడియా పత్రికలపై ఫేక్ అని నకిలీ విలేకర్లు అని ఒక ఎస్పీ కి పిర్యాదు చేయడం అత్యంత బాధాకరం.ప్రస్తుతం నడుస్తున్న టీవీ 9,ఎన్ టివి, ఏ బి ఎన్,టివి 5,10 టివి ఇలా అనేక రకాల చానళ్ళు,పత్రికలు కూడా ఇప్పుడు ఇదే సోషల్ మీడియా వేదికగా చేసుకొని వార్తలు వీడియోలు పెడుతున్నారు ఇది ముఖ్యంగా ప్రతి ఒక్కరూ గమనించ దగ్గ విషయం.అనేక సంస్థలు ఎడిటర్లు డబ్బులకు అమ్ముడిపోయి వార్త లు రాయడం రానీ ఫేక్ గాళ్లను పెట్టుకొని 40,50 వెలు డబ్బులు దండుకొని వారికి ఆక్రిడేషన్ లు ఇప్పించుకొని రాష్ట్రములో పాన్ షాప్లు,ప్రవేటుగా జాబ్ చేసేవారికి,పులు అమ్మే వారికి,పాలు అమ్మే వారికి,కూరగాయలు అమ్మే వారికి,రియల్ ఎస్టేట్ చేసే వారికి,వివిధ రకాల వ్యాపారస్తులకు ఆక్రిడేషన్ లు ఇప్పించి విలేకర్లు గా చెలామణి చేయిస్తున్నారు.వారందరి పై చర్యలు తీసుకోవాలని మా యూనియన్ నుంచి తీవ్రంగా ఖండిస్తున్నాం.గత రెండు దశాబ్దాల కాలంగా పలు చానళ్లలో,పలు పత్రికల్లో సీనియర్ జర్నలిస్టులు గా పని చేస్తూ సంస్థలు పెడుతున్న టార్గెట్లు భరించ లేక మాకు చేతనైన యూట్యూబ్ లు,డిజిటల్ పత్రికలు పెట్టుకొని నిత్యం ప్రజా సేవకే అంకితం అయిన మా జర్నలిస్టులపై ఫేక్ విలేకర్లు అయిన వాళ్ళు ఈ విధంగా పిర్యాదు చేయడం సరి కాదని ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం అయితే మా టి జే ఏం యూ యూనియన్ నుండి ధర్నాలు, రాస్తా రోకో లు చేపట్టి ఇలాంటి ఫేక్ విలేకర్లు గా చెలామణి అవుతున్న వారిని అనగా దొక్కే వరకు విశ్రమించకుండ మా సత్తా చాటుతాం అని హెచ్చరిస్తున్నా.ఐ ప్రభాకర్ టి జే ఎం యూ యూనియన్ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు.

## ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ సత్వర న్యాయం జరుగుతుందనీ భరోసా కలిగించాలి




**-చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారి పట్ల కఠినముగా వ్యవహరించాలి..**

**-రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపిఎస్...**

**మంచిర్యాల్ డిసెంబర్ 31 ( మన వార్త ప్రతినిధి ఎల్. మహేష్)**ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల పోలీసులు కఠినముగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఈరోజు మందమర్రి సీఐ ఆఫీస్, పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారు మంచిర్యాల డీసీపీ కలిసి తనిఖీ చేశారు. మందమర్రి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కి పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు వందనం చేశారు అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో అప్లోడ్ చేసి రిసిప్ట్ ఇవ్వాలని వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని లాక్ అప్ రూమ్, రైటర్ రూమ్, రికార్డ్స్ రూమ్ పరిశీలించారు. అనంతరం సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా పెట్టాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ప్రజలు సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలి అని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఏలాంటి సమస్య, సందేహాలు, సలహాలు, సూచనలు అడిగే లాగా ప్రజలకు వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు విధులు నిర్వర్తించాలి అన్నారు.ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సీఐ శశి ధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి



**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...**

**జగిత్యాల డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి సాకేత)**

నూతన సంవత్సర వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.జగిత్యాల జిల్లా ప్రజలకు ముందస్తుగా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.వీలైనంతవరకు ప్రజలు తమ ఇండ్లలోనే న్యూ ఇయర్ సెలబ్రేషన్ చేసుకోవాలని, రోడ్ల పైకి డ్రంక్ అండ్ డ్రైవ్ రాష్ డ్రైవింగ్ వంటివి చేయకూడదని హెచ్చరించారు.ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరిగేందుకు వెహికల్ చెకింగ్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని అన్నారు.జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని ఎస్పీ అశోక్ కుమార్ కోరారు.

## ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం జగిత్యాల జిల్లా గురుకుల విద్యా సంస్థల సమన్వయ అధికారి పి. వెంకటేశ్వరరావు

**జగిత్యాల ,డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి సాకేత)**

5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేత నిర్వహింపబడుతున్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిరావుపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధారణ గురుకుల పాఠశాలల్లో 2024-25 సంవత్సరానికి ఐదవ తరగతి నుండి 9 వతరగతి ప్రవేశానికి ఉద్దేశించిన ప్రవేశపరీక్ష టిజిసెట్ - 2025 కు ఆన్ లైన్ లో ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, జగిత్యాల శ్రీ పి.వెంకటేశ్వర్ రావు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4 నుండి 8వ తరగతి వరకు చదువుచున్న యస్ సి, యస్ టి, బిసి, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినీ విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు చేసుకోవటానికి అర్హులు అని తెలిపారు. తల్లి దండ్రుల వార్షికాదాయము పట్టణాలలో రెండు లక్షలు మరియు గ్రామీణ ప్రాంతాలలో లక్షా యాభై వేల రూపాయల లోపు ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు అంతర్జాలం ద్వారా వెబ్ సైట్ ద్వారా రూ.100/- మాత్రమే రుసుము చెల్లించి అంతర్జాలం ద్వారా పేరు నమోదుచేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్షలో కనబర్చిన ప్రతిభ మరియు విధ్యార్థులు ఎంపిక చేసుకున్న పాఠశాలల ప్రాధాన్యత ప్రకారం ప్రవేశాలు కల్పించబడతాయని తెలిపారు. ఎంపికయిన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధనతో పాటు ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించ బడతాయి. ఈ ప్రవేశ పరీక్షకు సంబందించిన పూర్తి సమాచారం మరియు ప్రాస్పెక్టస్ ల కొరకు పై వెబ్ సైట్ లను సంప్రదించవచ్చని తెలిపారు. ధరఖాస్తులు సమర్పించుకోవటానికి ఇప్పటికే ప్రారంభమైనవి మరియు చివరి తేది: 01.02.2025. ఈ ప్రవేశపరీక్ష 23.02.2025 నాడు నిర్వహించబడుతుందని తెలిపారు.

### తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్

## నిరవదిక సమ్మె కు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సంఘీభావం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 31 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

న్యాయవాది - లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మాట్లాడుతూ ల క్రింది డిమాండ్ లైన .మినిమం టైం స్కేట్ తో పాటు ఉద్యోగ భద్రతను కల్పించాలి.సి.ఆర్.టి ల సర్వీసులను క్రమబద్ధీకరించాలి.ప్రతి నెల 1వ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి.మహిళా లకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు వర్తింపచేయాలి.సి.ఆర్.టి అకు పి.ఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలి.6.61 సంవత్సరాలు నిండిన లకు 20 లక్షల రూపాయలు రిటైర్మెంట్ జెనిఫిట్స్ ను అందించాలి.సి.ఆర్.టి లు అందరికీ హెల్త్ కార్ సౌకర్యాని అంది.మహిళా సి.ఆర్.టీ పిల్లల సంరక్షన కోసం దేశనంతో కూడిన చైల్డ్ కేర్ లీవులు ఇవ్వాల లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, భాస్కర్ పవార్, %జ=%ల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, మంగిలాల్ నాయక్,కోటి, బాబురావు బుచ్చయ్య దొర మహిళా సి ఆర్ టి లు కమల, ధనలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మిల్లులో అగ్ని ప్రమాదం..



**ఇల్లంతకుంట డిసెంబర్: 31 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలోని పత్తి మిల్లులో మంగళవారం రోజున మధ్యాహ్నం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో మిల్లు సిబ్బంది నీళు చల్లుతూ ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడం వలన సిబ్బంది వచ్చి ఫైరింజన్ సహాయంతో మంటలు ఆర్పి వేశారు.ఈ ఘటనలో పత్తి చాలా దగ్ధమైంది మిల్లు సిబ్బంది అక్కడికి వెళ్లి ఎలా జరిగిందని పర్యటిస్తున్నారు.

## నిరుపేదలకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్



**డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి మండలంలోని తర్నికల్ తండాకు చెందిన రాత్లావత్ కమ్లి – సిత్యా నాయక్ నివాసముంటున్న గుడిసె పూర్తిగా అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమవడం జరిగింది.సీత్యా నాయక్ ఇల్లు దగ్ధమవడంతో ఒక్కసారిగా నిరాశ్రయులైనకుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ స్పందించి వెంటనే వారి కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటుగా,50 కిలోల బియ్యం,20 రకాల నిత్యవసర సరుకులు, బట్టలను అందించడం జరిగింది.సిత్యా నాయక్ ఇంటి నిర్మాణానికి సహకరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం బిఆర్ఎస్ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, మండల మాజీ కో– ఆప్షన్ రుక్ముద్దీన్, దేవయ్య, తర్నికల్ తండా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుండ్యా నాయక్, మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, లక్ష్మణ్, శ్రీను, పాండు, రాజు, బాబూలాల్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టాక్టర్లు పట్టివేత



**ఇల్లంతకుంట డిసెంబర్: 31 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని మంగళవారం రోజున పోత్తూరు గ్రామ శివారు లో బిక్కవాగు లో నుండి వల్లంపట్ల గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని పక్క సమాచారంతో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అక్కడికి వెళ్లి ట్రాక్టర్ ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకతో ఉన్నటువంటి అట్టి ట్రాక్టర్లను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు.పట్టుబడిన నిందితుల వివరాలు వల్లంపట్ల గ్రామానికి చెందిన కర్ల ధనేష్,మారుపాక వంశీ అనే వీరిద్దరిని రిమాండ్ కి పంపించామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## మొలంగూర్ లో అయ్యప్ప పడిపూజ



**శంకరపట్నం:డిసెంబర్ 31(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో కేశవపట్నం శివాలయం పూజారి నాగరాజు గృహంలో మంగళవారం అయ్యప్ప పడిపూజ వైభవంగా నిర్వహించారు.పలు రకాల పూలతో స్వామివారిని అలంకరించి అభిషేకాలు నిర్వహించారు.అనంతరం మెట్ల పూజ చేశారు.అయ్యప్ప పడిపూజలో అయ్యప్ప దీక్ష స్వాములు పాల్గొని అయ్యప్ప నామస్మరణ చేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు...

**–మన వార్త విలేఖరి బొంగోని రాజు..**



ఇల్లంతకుంట డిసెంబర్: 31ఇల్లంతకుంట మండల ప్రజలందరికీ మిత్రులకు కుటుంబ సభ్యులకు మన వార్త తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ.మీరు కోరుకున్న ప్రతి కల ఈ 2025 సంవత్సరంలో నెరవేరాలని కోరుకుంటూ మీరు ఈ కొత్త సంవత్సరం నుంచి సంతోషంగా,ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను.

## రాజన్న ఆలయ 26 రోజుల హుండీ ఆదాయం



**వేములవాడ, డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

రూ.1కోటి,27లక్షల,46 వేల,977 రూపాయలు.(1,27,46,977, రూపాయలు),బంగారం: 395 గ్రాముల ,వెండి: 8 కిలోల 100 గ్రాములు,హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి శ్రీ వినోద్ రెడ్డి గారు, ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ గారు, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ మరియు హొూమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజ రాజేశ్వర సేవ సమితి వారు హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలి..



**–జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్..**

**ఇల్లంతకుంట డిసెంబర్: 31 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎస్పి అఖిల్ మహాజన్ సూచనల మేరకు వాణి నికేతన్ హైస్కూల్లో మంగళవారం పోలీస్ అక్క కార్యక్రమం చేపట్టారు.బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలని పోలీసులు సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ లపై అవగాహన మహిళా కానిస్టేబుల్ ప్రవళిక ఆధ్వర్యంలో కల్పించడం జరిగింది.ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం అందివ్వాలి అన్నారు.సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయన్నారు.ఈ ప్రోగ్రాంలో హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ రెడ్డి ,కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాసరెడ్డి లతోపాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పాల్వంచ పట్టణ ప్రజలకు డిసెంబర్ 31 సందర్భంగా పాల్వంచ పట్టణ ఎస్ఐ సుమన్ విజ్ఞప్తి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 31 (మన వార్తా ప్రతినిధి)**

డిసెంబర్ 31 రోజు రాత్రి ఒంటి గంట తర్వాత ఎవరు కూడా అనవసరంగా రోడ్లపై తిరగకూడదు. అర్ధరాత్రి ఒంటిగంట లోపు కూడా,మద్యం సేవించి, వాహనాలని రోడ్లపై నడపరాదు.వాహనాలకు సైలెన్సర్స్ తీసివేసి విపరీతమైన శబ్దాలు చేస్తూ, బైక్ రేసింగ్ లు చేయడం నిషేధం అసాంఘిక నృత్య ప్రదర్శనలకు( డీజే )లకు అనుమతి లేదు.31తేది రాత్రి పాల్వంచ పట్టణంలో ప్రతి సెంటర్లో ముమ్మరంగా వాహనాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి చేయడం వలన జరిమానా, జైలు శిక్ష కూడా పడుతుంది.ముఖ్యంగా, విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, డిసెంబర్ 31 పేరుపై అనవసరమైన ఆర్భాటాలకు పోయి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.మీకు నిర్దేశించిన స్థలాలలో మాత్రమే డిసెంబర్ 31 వేడుకలు చేసుకోండి. డిసెంబర్ 31 అనేది మీ కుటుంబంలో సంతోషం నింపుతూ కొత్త సంవత్సరానికి ఆహ్వాన పలికే విధంగా మీరందరూ మీ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని పాల్వంచ పోలీసు వారి విజ్ఞప్తి.

## కేశవపట్నం పిహెచ్సీ ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**శంకరపట్నం:డిసెంబర్ 31(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం పీహెచ్సీ ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఆస్పత్రిలోని ఓపి రిజిస్టర్ న్ పరిశీలించి, పేషంట్లతో మాట్లాడారు.. వంకాయగూడెం గ్రామానికి చెందిన పైడిపల్లి రేణుకను ప్రశ్నించగా ప్రవేట్ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకొని,మందులు వాడితే పడతలేవని అందుకే మూడు మాసాలుగా కేశవపట్నం పిహెచ్సిలో వైద్య సేవలు చేసుకొని ప్రభుత్వం అందించే మందులను వాడుతున్నానని కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ మందులే తనకు పడుతున్నాయని మెల్లమెల్లగా ఆరోగ్యం కుదుటపడుతుందని కలెక్టర్ కు వివరించడంతో ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని సూచించారు.ఆరోగ్య మహిళ గురించి తెలుసా అంటూ కలెక్టర్ సదరు మహిళను ప్రశ్నించడంతో తాను రెగ్యులర్ గా ఆరోగ్య మహిళ క్యాంపుకు వస్తున్నానని కలెక్టర్ కు వివరించారు.కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను,ఫార్మసీ గదిని పరిశీలించారు.రోగులకు అవసరమైన బిపి,షుగర్,ఇతర మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులకు మల్టీ విటమిన్ మాత్రలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఎం%డ% హెచ్ ఓ వెంకటరమణ,తహసిల్దార్ బత్తుల భాస్కర్,ఎంపీవో ప్రభాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ విజేందర్ రెడ్డి ఉన్నత పదవులు పొందాలి



**డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి.కల్వకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో మూడు సంవత్సరాలుగా నిధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఆంధ్ర విజేందర్ రెడ్డి కి గ్రూప్4 లో జూనియర్ అసిస్టెంట్ గా పోస్ట్ రావడం జరిగింది. ప్రస్తుతం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నుండి మహబూబ్ నగర్ లోని రెవిన్యూ డిపార్ట్మెంట్ జూనియర్ అసిస్టెంట్ గా వెళ్తుండడంతో కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి పూలమాల వేసి శాలువ తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో మూడు సంవత్సరాలుగా నిధులు నిర్వహించి గ్రూప్ 4 లో రెవిన్యూ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా పోస్ట్ వచ్చిన కానిస్టేబుల్ ఆంధ్ర విజేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంక ముందు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మూడవ ఎస్సై కృష్ణయ్య. ఏఎస్ఐ శ్రీనివాసులు. హెడ్ కానిస్టేబుల్స్ లచ్చా నాయక్. లక్ష్మణ్. కల్వకుర్తి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉస్మానియా హాస్పిటల్ ను ఆకస్మికంగా సందర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి మరియు సభ్యులు ఓరుగంటి ఆనంద్



**డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి**

ఉస్మానియా హాస్పిటల్ లో రోగులకు నాణ్యమైన భోజనం ఇవ్వడం లేదని తమ దృష్టికి రావడంతో అకస్మాత్మిక తనిఖీ చేసిన ఫుడ్ మిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి. ఓరుగంటి ఆనంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నాణ్యత గల ఆహారం పొందడమే ఆహార భద్రత లక్ష్యమని ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి మరియు వారి హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ అన్నారు.మంగళవారం ఉస్మానియా హాస్పిటల్ లో ఫుడ్ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు భోజనాన్నిపరిశీలించారు,రోగులకు భోజనం సరిగ్గా అందుతుందా లేదా వారికి మెనూ ప్రకారం భోజనం పెడ్తున్నారా లేదా పరిశీలించడం జరిగింది.రోగుల ఆహారం కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుంది.ఆరోగ్యకరమైన భోజనం తీసుకోవడం రోగుల హక్కు అని,నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ ఆక్ట్–2013 ఉద్దేశం అని తెలపడం జరిగింది,తరువాత రోగులకు పెడుతున్న ఆహార నిల్వలను,కూరగాయలను,బియ్యం నిల్వలను,చపాతీలను నాణ్యతను పరిశీలించడం జరిగింది.ఎగ్స్ చిన్నగా ఉండడం కమిషన్ బృందం దృష్టికి వచ్చింది,ఇదే విషయంపై ఎగ్స్ సప్లయరును వివరణ కోరడం జరిగింది.ఇలాగే సప్లై చేస్తే చర్యలు తప్పవని కమిషన్ చైర్మన్ హెచ్చరించడం జరిగింది.ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఆహారం అందడమే చట్టం ఉద్దేశమని,పౌష్టిక ఆహారం అందించాలనేది చట్టంలో విపులంగా ఉందని,ప్రజలకు ఉన్న హక్కులపై వారికి తెలిసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,చట్టంపరిపూర్ణంగా అమలు అయితేనే లక్ష్యం నెరవేరుతుందని కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అధికారుల మీటింగ్ లో చెప్పడం జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు ఆర్ఎంఓ,అధికారులు పాల్గొన్నారు.

## లోయర్ మానేర్ డ్యాం నుండి కాకతీయ కెనాల్ ద్వారా నీటి విడుదల..



**– హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ హర్షం.**

**హుజూరాబాద్, డిసెంబర్ 31( మన వార్త ప్రతినిధి):**

యాసంగి సీజన్ సంబంధించి రైతులకు కాకతీయ కెనాల్ ద్వారా మంగళవారం నుండి విడుదల చేశామని దీన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి సంబంధించి లోయర్ మానేరు జలాశయం నుండి కాకతీయ కెనాల్ ద్వారా ఆయకట్టు సాగుకు నీటి విడుదలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం రెగ్యులేటర్ గేటు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.గతంలో చెప్పినట్టుగా రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చివరి ఆయకట్టు వరకు సాగునిరు అందిస్తామని తెలిపారు.సన్నాలకు బోనస్ తో రైతుల్లో సంతోషం నింపామని సంక్రాంతి నుండి రైతు భరోసా నిధులు విడుదలకు సన్నహకలు పూర్తి చేశామని తెలిపారు.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరసిల్లాలని,నాపై ఉంచిన నమ్మకాన్ని మరింత బాధ్యతయుతంగా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

## ఘనంగా శ్రీవెంకటేశ్వర స్వామి నాహి నాహి కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 31 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

భద్రాద్రి కొత్తగూడెం లో స్థానిక 35 వ వార్డులో గల భజన మందిర్ గుడిలో ఎప్పటినుంచో అనాదిగా వస్తున్న నాహి నాహి కార్యక్రమం భక్తులు ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న తెల్లవారు జాము నాలుగు గంటలకు భక్తులంతా కలిసి స్వామివారి ఉత్సవ విగ్రహాలను తీసుకొని నగర సంకీర్తన చేస్తారు అందులో భాగంగా ఈరోజు ఉదయం తెల్లవారుజాము 4 గంటలకు భక్తులంతా భజన మందిర్ దేవాలయానికి చేరుకొని స్వామివారి ఉత్సవ విగ్రహాలు తీసుకొని ఎంతో ఉత్సాహంగా గోవింద నామాలు చెప్పుకుంటూ వీధుల్లో తిరుగుతూ స్వామివారి సంకీర్తనలు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాయిని చెరువు భూమిని కాపాడండి..



**జమ్మికుంట, డిసెంబర్ 31( మన వార్త ప్రతినిధి):**
నాయిని చెరువు శిఖం భూమిని కాపాడాలని టిఆర్ఎస్ పార్టీ నాయకుడు మల్లయ్య,కౌన్సిలర్ అధికారులను కోరారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు కు సంబంధించిన 208 సర్వే నంబర్ గల శిఖం భూమిని కొందరు వ్యక్తులు అధికారుల,నాయకుల అండలతో కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుడు పొనగంటి మల్లయ్య, కౌన్సిలర్ విజయలక్ష్మి, అధికారులను కోరారు.డిసెంబర్ 13 న జమ్మికుంట తహసిల్దార్ కు వినతిపత్రాన్ని అందించినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కు,ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించినట్లు చెప్పారు.చెరువు కు సంబంధించిన హద్దులను నిర్ణయించి కబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలని కోరారు.సొంత ఇల్లు వుండాలని అనుకోను సామాన్య ప్రజలు ఈ ప్లాట్లను కొనుగోలు చేస్తే వారి పరిస్థితి ఎంటని అడిగారు.

# పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం..



**జమ్మికుంట, డిసెంబర్ 31( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ పాలకమండలి ఆమోదం తెలిపినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కమిషనర్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 30 వార్డు కౌన్సిలర్ హాజరై 19 అంశాలపై చర్చించి ఆమోదం తెలిపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయ గేటు నిర్మాణం, డిఆర్ సీ సీ సెంటర్ లో లైట్లు సీసీ కెమెరా, బోర్వెల్ మోటార్, పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మతులు, పార్కులు, ఆబాది జమ్మికుంట బస్టాండ్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ మొదలగు అభివృద్ధి పనులకు పాలక మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వేములవాడ ఎస్ ఐ రమేష్



**-మద్యం సేవించి పట్టుబడితే శిక్షలు తప్పవు...**
**-ఎస్ ఐ రమేష్...**
**వేములవాడ ,డిసెంబర్ 31 ( మన వార్త )**
వేములవాడ పట్టణ ప్రజలకు పట్టణ ఎస్ ఐ రమేష్ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో డిసెంబర్ 31 వ తేదీన స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు . మద్యం సేవించి పట్టుబడితే శిక్షలు తప్పవని, నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు వినియెగిస్తే చర్యాలు తప్పవని అని అన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.

# విషాదం నింపిన దావత్....

## కొత్త సంవత్సరం రాక ముందుకే తెల్లారిన బతుకులు




కొత్త సంవత్సరం రాక ముందుకే ముగ్గురు యువకుల బతుకులు తెల్లారిపోయాయి. న్యూ ఇయర్ జోష్ ఆ కుటుంబాల్లో విషాదం నింపింది.2024 సంవత్సరం ఆ కుటుంబాల్లో విషాదాంతంగా మిగిలిపోయింది. బెజ్జుర్ మండలం ఇప్పలగూడా గ్రామ సమీపంలో మద్యం మత్తులో అదుపు తప్పి బైక్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో చింతల మానేపల్లి మండలం దిందా గ్రామానికి చెందిన మేశ్రం సాయి అనే యువకుడు (22) స్పాట్ లోనే చనిపోయాడు. షణ్ముఖ్, అజయ్ అనే ఇద్దరిని పరిస్థితి ఆసుపత్రికి తరలించారు. ఈ ఇద్దరి పరిస్థితి కూడా విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ముగ్గురు యువకులు బైక్?పై ప్రయాణిస్తున్నారు. ముగ్గురూ డిసెంబర్ 31 దావత్ చేసుకున్నారని తెలిసింది. మంచిర్యాల జిల్లాలో కూడా ఇదే తరహా ఘటన జరిగింది. మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల దగ్గరలో ఉన్న కడెం మెయిన్ కెనాల్‌లో పడి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. 31 దావత్‌కి వెళ్లి తిరిగి ఇంటికి బైక్?పై వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు బంధువులు తెలిపారు. చనిపోయిన ఇద్దరిని దండేపల్లి మండల కేంద్రానికి చెందిన రాజు (30), పవన్ (28)గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటనలో అత్యంత విషాదం ఏంటంటే.. ప్రమాదంలో చనిపోయిన పవన్ అనే యువకుడికి నెల రోజుల క్రితమే పెళ్లి జరిగింది. ఇంతలోనే ఇలా జరగడంతో బాధిత కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. 31%ర్% దావత్ చేసుకోవడంలో ఎలాంటి తప్పు లేదు గానీ మద్యం మత్తులో వాహనాలు నడిపి ఇలా ప్రమాదాల బారిన పడి కన్న వాళ్ల, కట్టుకున్న వాళ్ల జీవితాలను శోకసంద్రంలోకి నెట్టేయెుద్దని పోలీసులు సూచిస్తున్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం ఎంత ప్రమాదకరమో ఈ దుర్ఘటనలు చెప్పకనే చెబుతున్నాయి.

## వేములవాడ శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు ముఖ్యఅతిథిగా సిఐ. వీరప్రసాద్




**వేములవాడ డిసెంబర్ 31 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో సేఫ్ ఇండియా అనే ప్రోగ్రాన్ని మంగళవారం ప్రధాన కూడళ్ళ వద్ద నిర్వహించారు. ఇందులో భాగంగా రోడ్డు భద్రత నియమాలు, పాటించకుంటే జరిగే ప్రమాదాలు అనర్థాలపై ప్రాక్టికల్ గా నృత్యాలు చేస్తూ.. ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం బ్రహ్మాండంగా చేశారు. ఈ కార్యక్రమానికి వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు చేసిన సేఫ్ ఇండియా ప్రోగ్రాం అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా..అందరిని ఆలోచింపజేసే విధంగా ఉందని టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ అన్నారు. విద్యార్థులతో పాటు స్కూల్ యాజమాన్యానికి రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వేములవాడ పట్టణంలోని సీ.ఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ



**-పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఐ...**
**వేములవాడ డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణ ప్రజలకు సీఐ వీరప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 31 రోజు రాత్రి ఒంటి గంట తర్వాత ఎవరు కూడా అనవసరంగా రోడ్లపై తిరగకూడదు. అర్ధరాత్రి ఒంటిగంట లోపు కూడా,మద్యం సేవించి, వాహనాలని రోడ్లపై నడపరాదు.వాహనాలకు సైలెన్సర్స్ తీసివేసి విపరీతమైన శబ్దాలు చేస్తూ, బైక్ రేసింగ్ లు చేయడం నిషేధం అసాంఘిక నృత్య ప్రదర్శనలకు( డీజే )లకు అనుమతి లేదు.31తేది రాత్రి పట్టణంలో ప్రతి సెంటర్లో ముమ్మరంగా వాహనాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి చేయడం వలన జరిమానా, జైలు శిక్ష కూడా పడుతుంది.ముఖ్యంగా, విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, డిసెంబర్ 31 పేరుపై అనవసరమైన ఆర్భాటాలకు పోయి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. డిసెంబర్ 31 అనేది మీ కుటుంబంలో సంతోషం నింపుతూ కొత్త సంవత్సరానికి ఆహ్వాన పలికే విధంగా మీరందరూ మీ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని సీఐ వీరప్రసాద్ కోరారు. సిఐ.తోపాటు ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు మరియు సిబ్బంది ఉన్నారు.



# మ్ ఛేంజర్ విశేషాలు పంచుకున్న తమన్



రామ్ చరణ్ హీరోగా దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. కియారా అద్వాణీ హీరోయిన్.అంజలి, శ్రీకాంత్, నవీన్ చంద్ర, ఎస్.జె. సూర్య తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించిన ఈ 50వ సినిమా 2025 జనవరి 10న విడుదల కానుంది. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు తమన్ ఎక్స్ వేదికగా మీడియా, అభిమానులతో చిట్‌చాట్‌లో పాల్గొని, పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.''గేమ్ ఛేంజర్' అన్ని అంశాల్లోనూ భారీ చిత్రం. పాటలన్నింటినీ 2021 డిసెంబరులోపే పూర్తి చేశా. శంకర్ సర్ సినిమాకి అంత వేగంగా కంపోజింగ్ అయిపోతుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. అవి బయటకు రాకుండా చాలా జాగ్రత్త పడ్డాం. వాటి చిత్రీకరణ విషయంలో శంకర్, నిర్మాత దిల్ రాజు ఎక్కడా రాజీపడలేదు. 'జరగండి జరగండి' పాట అద్భుతం. కళ్లజోడు లేకుండానే 3డీ చూసినట్టు ఉంటుంది. ఇందులో ఆరు పాటలున్నాయి. జనవరి 4న రెండు సాంగ్స్ విడుదల చేయనున్నాం. రిలీజ్‌కు మరో బిట్ సాంగ్ (డ్యాన్స్‌కు ప్రాధాన్యమున్న పాట) కూడా ఉంది. ఆయనతో కలిసి పని చేయాలనే నా డ్రీమ్ ఈ చిత్రంతో నెరవేరింది. ఈ సినిమాతో శంకర్ ఎడిటింగ్ విషయంలో కొత్త ట్రెండ్ సెట్ చేయబోతున్నారు. మూవీ సెకండాఫ్ రేసీగా ఉంటుంది. రామ్ చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ అదుర్స్. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో చరణ్, అంజలి పాత్రకు ప్రశంసలు దక్కుతాయి. అంజలికి జాతీయ అవార్డు వస్తుందనుకుంటున్నా. 'ఇండియన్ 2' ఫలితంపై కాస్త నిరాశ చెందిన డైరెక్టర్ శంకర్ 'గేమ్ ఛేంజర్'తో హిట్ కొట్టేస్తారు" అని ఆశాభావం వ్యక్తం చేశారు.